## చేనేత వ్యాపారులపై దాడులు ధర్మవరంపై దాడిగా పరిగణిస్తాం

- భయపెట్టి చేనేత అప్పులు ఎగ్గొట్టాలనుకుంటే ఊరుకోం
- వైసిపి నాయకునిగా చెప్పుకుని దాడులు చేస్తారా


చిలకం మధుసూధనరెడ్డి

**ధర్మవరం టౌన్, జూలై 7 ప్రభాతవార్త** : ధర్మవరం చేనేత వ్యాపారులపై విజయవాడలో జరిగిన దాడులను ధర్మవరం చేనేత వ్యవస్థపై చేసిన దాడిగా పరిగణిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలోని ఆలయ శిల్క్స్ యాజమాన్యం ధర్మవరం చేనేత వ్యాపారులపై దాడులు చేసి వారికి ఇవ్వాల్సిన అప్పులను ఎగ్గొట్టేందుకు చేసిన కుట్రపై ఆయన తీవ్రంగా స్పందించారు. భయపెట్టి ఇవ్వాల్సిన అప్పులను ఎగ్గొట్టాలనుకుంటే తీవ్రంగా పరిగణిస్తామని ఆయన మండిపడ్డారు. వైసిపి నాయకునిగా చెప్పుకుని దాడులు చేస్తారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులైన గిర్రాజు శశి, కోటం ఆనంద్‌ల తో తాను మాట్లాడానని, దాడిసందర్భంగా వారు అనుభవించిన వ్యధ అంతాఇంత కాదన్నారు. చేసిన దాడుల దృశ్యాలను పలువురు ధర్మవరం చేనేత వ్యాపారులకు వ్యాట్స్ ఆప్ ద్వారా పంపించడంలో అంతర్యమేమిటన్నారు. దాడులు చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయ శిల్క్స్ యజమానిని ధర్మవరంకు రప్పించి బాదితులతో పాటు చేనేత నాయకులు, వ్యాపారులకు క్షమాపణ చెప్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను, అధికార పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. ఇలాంటి వారినుండి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ధర్మవరం చేనేతను రక్షించాలని ఆయన కోరారు. జనసేన పార్టీ చేనేతలకు అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు. ఇలాంటి బడావ్యాపారుల నుండి కాపాడుకునేందుకు చేనేత వ్యాపారులతో పాటు చేనేత నాయకులు ఐక్యతగా ఉండాలని ఆయన సూచించారు.

## అభిమాన నేత బాగుండాలి

గంగమ్మ దేవాలయంలో పూజలు చేసిన సూరి అభిమానులు


మాజీ ఎంఎల్ఏను భారీ పూలమాలలతో సత్కరిస్తున్న మాజీ ఎంఎల్ఏఅనుచరులు

**బత్తలపల్లి, జూలై 7 ప్రభాతవార్త** : తమ అభిమాన నేత బాగుండాలి అంటూ మాజీ ఎంఎల్ఏ గోను గుంట్ల సూర్యనారాయ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన అనుచరులు, అభిమాను లు గంగమ్మ దేవాలయం


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎంఎల్ఏ అభిమానులు


గంగమ్మ దేవాలమంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్య నారాయణ పుట్టిన రోజు వేడుకలను ఆయన అనుచరులు, అభిమానులు మండలకేంద్రంలో ఘణంగా నిర్వహించారు. నాలుగురోడ్ల కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. స్థానిక గంగమ్మ దేవాలయలో ప్రత్యేక పూజలుచేపట్టారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ తమ అభిమా ననేత ఇటువంటి పుట్టినరోజులు మరెన్నోజరుపుకోవాలని, ఆయురారోగ్యా లతో వుండాలని, ప్రజా నేతగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అనంతపురంలోని మాజీ ఎంఎల్ఏ స్వగృహంలో జరిగే పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని, గజమాలతో సత్కరించారు.క్రమంలో ఆకులేటి వీరనారప్ప, బోయపాటి ఈశ్వయ్య మంజునాథ, నెట్టెం రామక్రిష్ణ, వెంకటగారిపల్లి లక్ష్మినారాయణ, సంజీవు, కోడేకండ్ల శేఖర్‌నాయుడు, రాగవంపల్లి నరసింహులు, డి.చోర్లోపల్లి రామానాయుడు, యర్రాయిపల్లి భాస్కర్‌నాయుడు తదితరులు వున్నారు.

## అన్ని వర్గాలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష


జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎల్డీఓ శివారెడ్డి

**బత్తలవల్లి, జులై 7 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు పొంద డంతో పాటు ఇతర అవసరాల కోసం అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని డిఎల్డీఓ శివారెడ్డి, ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధలు అన్నారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచు కమతం వరలక్ష్మి అధ్యక్షతన సంజీవపురం సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు వున్నా సంక్షేమ పథకాలు అందకపోవ డం, ఇతర అవసరాలకు సకాలంలో ధృవీకరణ పత్రాలు మంజూరు కాకపో వడం లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసకువచ్చారన్నారు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు గ్రామాలలో ఇంటింటికి తిరిగి పథకాలు అందని వారిని గుర్తించి అందుకు గల కారణాలు తెలుసుకుని, వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరింపజేయాలన్నా రు. ఇప్పటి వరకు 99శాతం మంది పంచాయితీలో పథకాలు పొందినట్లు వారు వివరించారు. అర్హత వుండి పథకాలు అందని వారి వివరాలను వాలంటీర్లు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం 986మందికి వివిధ రకాల ధృవీకరణ ప్రతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుర్రం వనజ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డ, కమతం ఈశ్వరయ్య, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సౌజన్యకుమారి, ఈఓఆర్డీ దివాకర్, సిఎస్డీటి శారద, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంపెంపుకు ఉపకరిస్తాయి

- సీనియర్ డిఎంఇ మంగాచార్యులు



సీనియర్ డిఎంఇ ప్రసంగిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 7 ప్రభాతవార్త** : నేటి ఆధునిక పోటీ ప్రపంచం లో విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు భాగస్వామిక అవకాశం కల్పించే ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపకరిస్తాయని గుంతకల్లు రైల్వే డివిజన్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులు పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయస్థాయిలో హ్యాకతాన్ సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఔత్సాహికు లను ఒకచోటచేర్చి సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంలను మెరుగుపర్చడం లేదా సృష్టించడం అన్న సాంకేతిక అంశానికి ఈ వేదిక మంచి అవకాశమని అందుకుగాను యాజమాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సూరయ్య, ఆర్గనైజర్ కన్నప్పన్, అనంతగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు గురువుల బాధ్యతే - ఎంపిపి, జెడ్పిటిసి


విద్యార్థినులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు, ప్రజా ప్రతినిదులు

**బత్తలపల్లి, జులై 7 ప్రభాతవార్త** : ఏ విద్యార్థి భవిష్య త్తునైనా తీర్చిదిద్దే బాధ్యత గురువుల దేనని, అటువంటి గురుస్థానంలో వున్న వారు మంచి విద్యా బుద్దులు నేర్పించి ఉన్నత శిఖరాలలో విద్యార్దులను కూర్చో బెట్టాలని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధలు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని సంజీవపురం గ్రామంలో వున్న కేజీబివి పాఠశాలను వారితో పాటు మాజి ఎంపిపి గుర్రం వనజ, సర్పంచు కమతం వరలక్ష్మిలు అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా విద్యార్దులతోనూ, ఉపాధ్యాయులతోనూ సమస్యలపై ఆరాతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్దిని ఉపాధ్యాయులు తమ కన్న బిడ్డల మాదిరిగా చూసుకోవాలని, అపుడే విద్యార్దిపట్ల బాధ్యత పెరిగి మంచి విద్యాబుద్దులు నేర్పిస్తారన్నారు. విద్యార్దులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలన్నారు. భోజన నిర్వాహకులు సైతం భోజనంలో నాణ్యత వుండేలా చూసుకోవాలని, తాజా కూరగాయలతో వంటచేయాలన్నారు. కేజీబివిపాఠశాలకు ఆటస్థలము, ప్రధానగేటును ఏర్పాటుచేయించాలని ఉపాధ్యాయులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తిచేశారు. ఈ తనిఖీలలో వైకాపా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైకాపా రైతువిభాగం కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సౌజన్యకుమారిలు వున్నారు.

## ఇంటింటికీ బిజెపి

**అగళి, జులై 7 ప్రభాతవార్త** : ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భం గా మడకశిర పట్టణం లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటిం టికీ బిజెపి కార్యక్ర మాన్ని చేపట్టినట్లు నాయకులు బసవరాజు, వీరచిక్కప్ప తెలిపారు. దేశాభి వృద్ధికి ఎనలేని కృషి చేశారని, అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిని సమపాళ్ల లో చేశారని, రైతుల పక్షపాతి మోదీ అని పిఎం కిసాన్‌ను ప్రత్యేకంగా పేద రైతుల కోసం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో చేపట్టారని, ప్రధానమంత్రి మోదీ హయాంలోనే దేశం పురోగాభివృద్ధి చెందిందని అన్నారు. వీరి వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

## ఆర్‌జి పల్లిలో జగనన్న సురక్ష



సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు

**అగళి, జులై 7 ప్రభాతవార్త** : మండల పరిదిలోని ఆర్‌జి హళ్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ నరేంద్ర కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు రేణుకా కామరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ప్రజలకు మేలు చేయడం కోసమే ఈ కార్యక్రమం తీసుకొచ్చామని, ప్రజల ముందుకే ప్రభుత్వ యంత్రాంగం వస్తోందని, ఏ సమస్యలు ఉన్నా తెలుపుకుంటే పరిష్కరించడానికి సులభ మైన వేదిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, పంచాయితీ కార్యదరి ్శలు వేణు, విఆర్ఓ మంజుళ, ఏఓ శ్రీనివాసరావు, ఈఓఆర్డి పద్మ, అన్ని శాఖల అధికారులు, మండల కన్వీనర్ మహేంద్ర, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సర్పంచు నటరాజు, సతీష్, కోఆప్షన్ నసీర్ పాల్గొన్నారు.

## నిన్న ఆవులను దొంగిలించారు.. నేడు స్టార్టర్‌ను ఎత్తుకెళ్లారు..

**అగళి, జులై 7 ప్రభాతవార్త** : మండల పరిధిలోని ముత్తేపల్లి గ్రామానికి చెందిన గురునాథ్‌కు చెందిన ఆవును నిన్న గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని దాని విలువ రూ.40వేలు అని గురునాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధ నుంచి కోలుకోకముందే, తన మోటారుకు వెసిన స్ట్రార్టర్ కేబుల్‌ను చోరీ చేసినట్లు దాని విలువ రూ.20వేలు అని ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా రెండు రోజుల క్రితం బీరనహల్లికి చెందిన ఈరన్నకు సంబంధించి రెండు ఆవులను దొంగిలించారని, వాటి విలువ 1.50 లక్షలని, అదే విధంగా ఆలూడి తిమ్మరాజు అనే రైతుకు చెందిన మూడు ఆవులను దొంగలు రెండు రోజుల క్రితం చోరీ చేశారని, వాటి విలువ రూ.1.75 లక్షలని ఇలా వరుసగా చోరీలు చేస్తుంటే మేము బ్రతికేదెట్లా అని పాడి ఆవులపై ఆధారపడి జీవనం చేసుకునెదెలా అని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్ భీమా పంపిణీ చేసిన సర్పంచు కరుణాకర్‌గౌడ్


వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం అందజేస్తున్న సర్పంచు

**గుడిబండ, జులై 7 ప్రభాత వార్త** : పట్టణంలో ఇటీవల లక్కప్ప అనే వ్యక్తి అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందా డు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిం చి ఓదార్చారు. తదనంతరం వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా 10వేలు భార్య రంగమ్మకు అందజేశారు. ఈ క్రమంలో లబ్దిదారులు రంగమ్మ సర్పంచు కరుణాకర్‌గౌ డ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెతంట్ గోవిందప్ప, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలు

**గుత్తి, జులై 7 ప్రభాతవార్త** : గుత్తి మన్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డిలు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్ విగ్రహాల వద్ద వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

## వీధి దీపాలు ఏర్పాటు


వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : మండల పరిధిలోని నింబగల్లు గ్రామం బీసీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటయ్యాయి. వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో తెలుసుకున్న సర్పంచ్ కురాకుల సునీత, ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చిదంబరి, రమేష్, ఓబులేసు, హనుమప్ప, జూనియర్ లైన్‌మెన్ వెంకటేశులు ఉన్నారు.

## 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

-ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించిన ఎంపీపీ, ఎంపీడీఓ, సర్పంచ్


ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : దీర్ఘకాలికంగా వున్న సమస్యలను పరిష్కరించుకొని సర్టిఫికేట్లు పొందడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత సూచించారు. 1వ సచివాలయం పరిధిలోని 10వ వార్డు రంగావీధి ప్రాంతంలో శుక్రవారం వారు స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లపై దరఖాస్తు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవాని అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించిన భక్తులు

-ఆషాడ శుక్రవారం సందర్బంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఆషాడ చవితి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రాతః కాలంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు నిర్వహించి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందించింది.

## సమ్మె విరమించిన శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు..!

-జిల్లా కలెక్టర్‌తో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘం చర్చలు సఫలం


కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు, కార్మికులు

**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : శ్రీ సత్యసాయి తాగు నీటి సరఫరా కార్మికులు సమ్మె విరమించారు. అపరిష్కృతంగా ఉన్న వివిధ డిమాండ్లు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, 70శాతం నిధులు ప్రభుత్వమే ఇచ్చి స్కీమ్ నిర్వహించాలన్న తదితర డిమాండ్లతో ఈనెల 5వ తేదీ నుండి కార్మికులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ యం.గౌతమి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, డీఈఈ రామారావులతో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వాటర్ సప్లయి కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు రవిచారి, ప్రభు తదితరులు జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో యూనియన్ జనరల్ బాడీ సమావేశం అనంతరం సమ్మె విరమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికులు మధ్యాన్నం 3.30 గంటల నుండి విధుల్లో చేరి పంప్‌హౌసుల్లో మోటార్లు ఆన్‌చేసి 800లకుపైగా గ్రామాలకు నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు 'ప్రభాతవార్త'తో ఫోన్లో మాట్లాడుతూ వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. దీంతో కలెక్టర్ స్పందించి 2 లేదా 3 కోట్ల రూపాయలు కాదని 33 కోట్ల రూపాయలు ఈరోజు లేదా రేపు విడుదల కావచ్చని కార్మికుల బకాయిలన్నీ చెల్లిస్తామని ఫైనాన్స్ సెక్రెటరీ ద్వారా స్పష్టత తీసుకున్న తరువాత చెబుతున్నానని అందుకే చర్చలకు పిలవడం జరిగిందని చెప్పారన్నారు. స్కీమ్ ఏర్పాటై 25 సంవత్సరాలు గడిచిపోయినందున డెమాలిష్ స్టేజీలో ఉందని నిపుణుల కమిటీ వేసి వారి నివేదిక తీసుకున్న తరువాతనే ఏ నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తామన్నారని జి.ఓబులు వివరించారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన బూదగవి రైతులు..!

- త్రీఫేస్, సింగిల్ ఫేస్ కరెంటు సమస్యపై ఆగ్రహం
- నీరులేక పంటలు సైతం ఎండిపోతున్నాయని ఆవేదన


విద్యుత్ సబ్ స్టేషన్‌లోని ఏఈఈ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహిస్తున్న రైతులు


ఏఈఈ గురుమూర్తికు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన రైతు లు శుక్రవారం పట్టణం లోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. గ్రామంలో గత కొన్ని వారాలుగా త్రీఫేస్, సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోయినా అధికారులు స్పందించడంలేదంటూ గ్రామ మాజీ సర్పంచ్ చిరంజీవి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్‌లోని విద్యుత్ ఏఈఈ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. కార్యాలయంలోకి దూసుకెళ్లిన రైతులు అక్కడ అధికారులు లేకపోవడంతో సిబ్బందిని నిలదీసి వారిని బయటకు పంపి కార్యాలయంను మూయించారు. కొందరు రైతులు కంచెదాటుకొని విద్యుత్ సరఫరాచేసే పెద్దపెద్దట్రాన్స్‌ఫార్మర్లను పట్టుకోవడా నికి యత్నించగా వారిని ఇతర రైతులు, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇళ్లకు సింగల్ ఫేస్ కరెంటు సరఫరా సరిగ్గాలేకపోగా త్రీఫేస్ కరెంటు ఊసే లేకుండా పోయిందన్నారు. దీంతో మోటార్లుపనిచేయక పంటలకు నీటినిఅందించలేకపోతుండటంతో కళ్లముంద రే పంటలు ఎండిపోతున్నాయని రైతుల గోడు అధికారులకు పట్టణం లేదని మండిపడ్డారు. బూదగవి గ్రామానికి కనీసం లైన్‌మెన్ కూడా లేరని ఏదైనా సమస్య ఏర్పడినపుడు ఎవరికి చెప్పుకోవాలో కూడా దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈసందర్భంగా ఏఈఈ గురుమూర్తి అక్కడికి చేరుకోగా రైతులు ఆయన్ను నిలదీశారు. ఎంతకాలం మేము ఇబ్బందులు పడాలని మాగోడు మీకుపట్టణంలేదని ఎప్పుడు పరిష్కరిస్తారో చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలోనే ఏఈఈకు వినతిపత్రం అందజేయగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏఈఈ వారికి హామీ ఇచ్చారు.

## సీఎం గో బ్యాక్..

- రైతు దినోత్సవం చేసే అర్హత వైసీపీ ప్రభుత్వానికి లేదు
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత


మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, జులై 7 ప్రభాతవార్త** : రైతు దినోత్సవం చేసే అర్హత వైసీపీ ప్రభుత్వానికి లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సవిత కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాను ఏమి అభివృద్ధి చేశావని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటనకు వస్తున్నామని మండి పడ్డారు. జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులందరికీ పరిహారం ఇవ్వలేదని, దరఖాస్తు చేసుకున్న రైతులకు డ్రిప్ పరికరాలు సరఫరా చేయలేదని ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం ఇ వ్వలేదని విమర్శించారు. వరుస పంట నష్టాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టం కొండంతై సాయం గోరంతలా ఉందని మండి పద్దారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు పనులు నాలుగు సంవత్సరాలుగా ముందుకు కదల్లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం గో బ్యాక్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, ఆడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ ఎంపిపి నరసింహులు, మావుటూరు గోపాల్, త్రివేంద్ర నాయుడు, మారుతిప్రసాద్, వాసుదేవరెడ్డి, బాలాజీ నాయక్, మంజు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికేట్ల కోసం తప్పని ఇబ్బందులు..!

- దరఖాస్తు చేసి 20 రోజులు గడిచిపోతున్నా స్పందన లేదంటున్న ప్రజలు

**ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త** : మండల తహశీల్దార్ కార్యాలయం నుండి ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికేట్ల జారీలో జాప్యం జరుగుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులను పాఠశాలలు, కళాశాలల్లో చేర్చడానికి తప్పక విద్యార్థులు కుటుంబ వార్షిక ఆదాయం, కుల ధృవీకరణ సర్టిఫికేట్లు అందజేయాల్సి ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. తాము ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికేట్ల కోసం 20 రోజుల క్రితం మీసేవ, సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్నా మండల తహశీల్దార్ ధృవీకరణ లేకపోవడంతో ఇప్పటివరకు సర్టిఫికేట్లు జారీ కాలేదని ప్రతిరోజూ మండల రెవిన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇదేమని కార్యాలయం సిబ్బందిని అడిగితే ఇంచార్జ్ తహశీల్దార్ ఉండటంచేత తమ వద్ద తహశీల్దార్ డిజిటల్ కీ అందుబాటులో ఉండకనే ఆలస్యం అవుతోందని చెబుతున్నారని వాపోతున్నారు. సర్టిఫికేట్లను ఇతర ప్రాంతాల్లోని విద్యాసంస్థల్లోనూ సమర్పించాల్సి ఉండగా సకాలంలో సమర్పించలేక అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఆలస్యం చేయకుండా ఇన్‌కమ్, కాస్ట్ సర్టిఫికేట్ల జారీ చేయాలని కోరుతున్నారు.

## హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ


బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**పావగడ, జులై 7 ప్రభాతవార్త** : పావగడ తాలూకాలోని కురు బరహల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థుల కు ఉచితంగా బ్యాగ్‌ల ను హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానం శశికిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యతోపాటు క్రీడలలోను రాణించాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, యస్‌డియంసి మెంబర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, గంగాధర్, భవ్య, సాగర్, నరసింహా తదితరులు ఉన్నారు.

## పంచాయతీల నిధులు 1800కోట్లు దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం


మాట్లాడుతున్న పిడి.పార్థసారథి

**మడకశిర జులై 07 ప్రభాతవార్త;** : కేంద్ర ప్రభుత్వం పంచాయ తీల అభివృద్ధికి 14,15 వ ఆర్థిక సంఘం నిధులు రూపాయలు 1800 కోట్లు విడుదల చేస్తే ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయ తీలకు తీరని అన్యాయం చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి.పార్థసారథి శుక్రవారం ఒకప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డు లోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి.పార్థసారథి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ రాష్ట్ర మార్కెట్ యార్డు రైతు భరోసా కేంద్రాల కన్వీనర్ ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి.పార్థసారథి మాట్లాడుతూ నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల పాలనలో అమలు చేసిన వివిధ రకాల సంక్షేమ పథకాలు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గురించి కరోనా సమయంలో దాదాపుగా 80లక్షల మందికి ఉచిత ఆహార పథకం బియ్యం కరోనా వ్యాక్సిన్, రైతులకు కిసాన్ సన్మాన్ యోజన ద్వారా ఇప్పటికి 13 విడతలుగా రైతుల ఖాతాల్లోకి రూపాయలు 2000 చొప్పున జమ చేయడం జరిగిందని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు రూపాయలు 1800కోట్లు జమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధికి నీళ్లు చెల్లారని ఆరోపించారు. ఇక గ్రామ గ్రామాలలో ప్రజలకు నరేంద్రమోడి చేసిన అభివృద్ధిని ఇంటింటికి కరపత్రాల రూపంలో తెలియజేసే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కెవిఆర్.గుప్తా, టీచర్ సెల్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వైవి,చంద్రశేఖర్‌రెడ్డి, రవీంద్ర,హనుమందరాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, శివరాం రెడ్డి, నారాయణప్ప, శక్తి కేంద్ర ప్రముఖ బద్రి నారాయణ, భానుదాస్‌రెడ్డి, అప్పన్న, నారాయణప్ప,మంగస్వామి, రంగప్ప, మెళవాయి నాగరాజు పాల్గొన్నారు.

## నేడు వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి కార్యక్రమం

- పి.చంద్రశేఖర్,ఎంపీపీ

**రొద్దం,జూలై 7,ప్రభాతవార్త:** రొద్దంలో వైస్సార్ విగ్రహం దగ్గర శనివారం దివంగత ముఖ్య మంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్ర మము మరియు పాలాభిషే ం చేసి ఘననివాళులు అర్పించబడును కావున ఈ కార్యక్రమునకు ఎంపీటీసీలు,జడ్పిటీసీలు,కొ అప్షన్ సభ్యులు,సర్పంచ్‌లు, సింగిల్ విండో ఛైర్మన్‌లు,సంచాయతీ కన్వీనర్లు,గృహసారథులు,అన్ని అనుబంధ సంఘాల కమిటీల సభ్యులు,వార్డుమెంబర్లు,యానిమెటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు,డీలర్లు,నాయకులు,కార్యకర్తలు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రొద్దం ఎంపీపీ పి.చంద్రశేఖర్ తెలియజేశారు.

